మకు చెప్పూ…" అని, చిన్న పిల్లలా వెక్కి వెక్కి ఏడిచేది. రామం ఒక్క నిట్టూర్పు విడిచి పైకివెళ్ళి పోయేవాడు. తండ్రి కఠోర హృదయం చూసి అసహ్యించుకొనే వాడు. కుటుంబం తరించే మార్గం లేదా, అని ఆలోచించేవాడు.

పెద్దమ్మాయి శ్యామల చిన్నప్పటినుంచీ వాళ్ళింట్లో ముద్దుగా పెరిగింది. మహాలక్ష్మి, శ్యామలకు జడవేస్తూ ప్రక్కనున్న అమ్మలక్కలతో, "చిన్నప్పటినుంచే శ్యామలకి బాగా జరిగిందండి. చిన్నప్పుడు ఇంట్లో దొంగతనంగా బియ్యం, డబ్బులు పట్టుకుపోయి గాజు బొమ్మలు అవీ కొనేసేది. వాళ్ళ నాన్నగారు కొంచెం కోపంపడినా నేనేమనే దాన్నిగాను. ఇంటి కొచ్చిన వారంతా మా శ్యామల్ని ఎత్తుకుని "మీ అమ్మాయి ఎంతో ముద్దొస్తుందండీ" అని ముద్దులాడుతూంటే నా కడుపు నిండిపోయేది అని ముచ్చటగా చెబుతూ కూతురు తల ముద్దెట్టుకుని "నాచిట్టితల్లి" అని గుండెల కద్దుకొనేది. అలాంటి తల్లి కడుపున బుట్టినందుకు ఎంత అదృష్టం చేసుకున్నానో అనుకొనేది శ్యామలా.

◆ ◆ ◆

శ్యామలకు 17 ఏండ్లుంటాయి. రూపవతి, విద్యావతి, ఆమె భర్త ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శ్యామలకి భర్తంటే ప్రాణం. అంచేతే భర్తని చూడలేకుండా అయేది పాపం! ఇంతకుముందు భర్త రెండు మూడు ఉత్తరాలు వ్రాసేడు మామగారికి శ్యామల్ని పంపమని. శేఖరశాస్త్రి అగ్గిలాగు, "వెధవ గోరోజనాలు, వచ్చి తీసుకెళ్ళలేడు గాబోలు ఆయంత ఖర్చు నాకు తగిలిద్దామని. అయినా ఇప్పుడు తొందరేమిటి?" అనేవాడు. "అయ్యో, ఈడొచ్చిన పిల్లని ఎన్నాళ్ళుంచుకుంటామండీ, పంపించండి. మళ్లీ అతడికేం కోపం వస్తుందోను. నాపిల్లబ్రతుకు గంగపాలు చేయడానికి తలచుకొన్నారేమిటి, చెప్పండి. దాని ముఖం ఒక్కసారి చూసేరా దానిబాధ ఎవరితోటి చెప్పలేక లోలోనే ఏడుస్తున్నది. అయ్యో…ఏం కర్మం." అని వాపోయేదిమహాలక్ష్మి. శ్యామలచాటుగా పోయి ఏడిచేది. రామంగాని చూస్తే నీరయి పోయే వాడు, అతని గుండె దడదడ కొట్టుకునేది. కారణం ఆత డూహించుకొన గల్గి, "ఫరవాలేదమ్మా, నేనెలాగయినా నాన్నతో దెబ్బలాడి నిన్ను పంపుతాను, లేదా బావనే ఇక్కడికి తీసుకొస్తాను" అనేవాడు. "అన్నయ్యా, ఊరుకో నారాత అలాఉన్నది. తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలాలు కోరితే ఎలాగవుతుంది. అన్నయ్యా, ఆయనకేం కోపం వచ్చిందో… ఎలాంటి ఉత్తరాలు వ్రాస్తున్నారో, మనకి తెలియకుండా చించేస్తున్నాడు నాన్న." అని వెక్కి వెక్కి ఏడిచే, అలా, నేనే, నిద్రపోయేది. ఆమెని చూస్తే రామానికి, ప్రేమ, జాలి, ఒక్కసారి కలిగేవి. తనకు శ్యామలమీద ఉన్న వాత్సల్యం ఎలా కనబరచాలో తెలిసేదికాదు. తాను ఎప్పుడూ శ్యామల గురించే ఆలోచించేవాడు. ఆనాడు సాయంత్రం శ్యామల గది లోకి వెళ్లేడు. శ్యామల నేలనే పడుకుని ఉంది. బుగ్గల మీద సగం ఆరిపోయిన నీటి చుక్కలున్నాయి. రామం దగ్గరగాపోయి కూర్చున్నాడు. అతడి కళ్లంట బొట బొట రెండు నీటిచుక్కల రాలేయి. అతడు లోపలికి వెళ్ళి ఒక తలగడా తెచ్చి మెల్లగా శ్యామల తలకింద్ర పెట్టేడు. శ్యామలకు తెలివొచ్చి, "అన్నయ్యా," అన్నాది. "శ్యామలా, ఏం నేల పడుకున్నావేం పక్కమీద పడుకోలేక పోయావా?" అన్నాడు. రామం, తనరుమాలుగుడ్డ తీసి శ్యామల బుగ్గలమీద నీళ్లు తుడవ బోయేడు. ఆమె తన కొంగుతో తుడుచుకుంది. "శ్యామలా ఇవాళ రాత్రి బావ దగ్గరకు వెళుతున్నాను." అన్నాడు రామం. శ్యామల ముఖం వికసించింది కొంచెం. రామానికి సుఖం అనిపించింది. తన హృదయంలో ఉండే ప్రేమని పైకి చెప్పదామనుకున్నాడు "శ్యామలా" అన్నాడు, తరువాత మరి మాటలాడలేక పోయాడు.

ఆనాడు రాత్రి తల్లీ కొడుకూ ఆలోచించేరు. రామం ప్రయాణం స్థిరమయింది, శ్యామల భర్త కేశవరావు చాలా మంచివాడు, నెమ్మదైన వాడూన్ను.

ఎదుటివాళ్ళ స్థితి బాగా తెలుసుకోగలడు, రామాన్ని బాగా గౌరవించేడు.

రామానికి ఆశ్చర్యం వేసింది, శ్యామల్ని పంపక పోయినా అతని ఉదార స్వభావాన్నిచూసి నిజంగా శ్యామల ఎన్నినోములు నోచిందో అలాంటి భర్తని పొందడానికి.

రామం కేశవరావుతో చాలాసేపు మాట్లాడేడు వాళ్ళ సంసారంగూర్చి. కేశవరావుని బ్రతిమాలి తన యింటికి తీసు కొచ్చేడు.

భర్తరాక విని శ్యామల హృదయం పొంగి పోయింది. ప్రేమ, సంతోషం, సిగ్గు ఆమె హృదయంలో దెబ్బలాడు కుంటున్నాయి ప్రథమ స్థానం కోసం. సిగ్గుతో తల్లిదగ్గరకుపోయి కూర్చుంది. మహాలక్ష్మి, "ఇంత సిగ్గైతే, ఎలాగ చెప్పు తల్లీ, వెళ్ళి కాళ్లు కడుక్కోవడానికి నీళ్ళియ్యి" అన్నాది.

కేశవరావు శ్యామల సౌందర్యం సౌశీల్యం చూసి హృదయానందం పొందేడు. ఆప్రేమైక హృదయాలకి ఆరోజు పండుగలాగుంది. శ్యామల అత్తవారింటికి బయలుదేరింది. మహాలక్ష్మి, కూతురును దగ్గరగా తీసి కొని, "అయిదో తనంతో నూరేళ్లు బ్రతుకు తల్లీ" అని ఆమె తల, తన గుండెలమీదకు తీసుకుంది. ఆమె కళ్ళంట నీళ్లు బొట బొట కారేయి. తన్నంతగా ప్రేమించి తల్లిని వదలి వెళ్లడం కష్టమయింది శ్యామలకు, "అమ్మా," అంది. ఈదృశ్యం కేశవరావు చూడలేక అవతలకి వెళ్లిపోయాడు. శ్యామల వెళ్ళిపోయింది.

రామం ఓపిక పట్టలేక పోయాడు. తండ్రి కేష్ పెట్టెలో అయిదువందలు తీసేసాడు. వాటితో ఇంట్లో అందరికి గుడ్డలుకొని శ్యామలకు నాలుగు చీరెలు పట్టు కెళ్లేడు. శ్యామల కాపురం చేస్తుండగా వెళ్లి నాలుగు రోజు లున్నాడు. ఆమె సౌభాగ్యాన్ని చూస్తే అతని కడుపునిండిపోయేది. శంఖరశాస్త్రిడబ్బు పోయింది అని తెలియగానే అతనికి మతి చెడిపోయింది. జ్వరంగూడా వచ్చేది. రాను రాను మతి భ్రమ ఎక్కువయిపోయింది. **అలా కొన్నాళ్ళకు మంచంపట్టి పోయాడు.**


రాట్నంతోనా
స్వరాజ్యం
అంటూ ఈసడించే
ప్రబుద్ధులు

"అమృతప్రాశ"తోనా
ఆరోగ్యం
అంటూ సందేహించే
దురదృష్టవంతులు
దేశంలో
ఇంకా ఉన్నారు.

అట్లాంటివారు
ఇకనైనా
జాడ్యం చేయకుండా
రాట్నాన్ని చేబట్టిన్నీ
"అమృతప్రాశ"ను సేవించిన్నీ
దేశాన్నీ - దేహాన్నీ
ఉద్ధరించుకోవడం
మంచిది.

# స్వామినా 'అమృతప్రాశ'

అశ్వినీ కుమార్ ఫార్మసి
నరసాపురం.